# కర్నూలు | నంద్యాల వార్త

2 డిసెంబర్ 2025 మంగళవారం పేజీలు 4


## బిసిల సంక్షేమ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

**: సుంకేశ్వరి బిసి (కురువ) కమ్యునిటి నిర్మాణానికి రూ 15 లక్షలు నిధులు మంజూరు**



**మంత్రాలయం టౌన్ డిసెంబర్ 1, ప్రభాతవార్త :** నియోజకవర్గమైన మంత్రాలయం పరిధిలో గల సుంకేశ్వరి గ్రామంలో సోమవారం బీసీల సంక్షేమ ధ్యేయంగా ఉంటాయని నియోజకవర్గ బీసీల రుణం తీర్చుకోలేనిదని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. అనంతరం వారు చేతులమీదుగా సుంకేశ్వరి గ్రామంలో బిసి (కురువ) కమ్యునిటి నిర్మాణానికి రూ 15 లక్షల 20 వేలు మంజూరైన రాజ్యసభ ఎంపి నిధులలను గ్రామస్తులకు అందజేశారు. అలాగే తాను అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని అందుకే నన్ను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని మీ రుణాన్ని ఎన్నడూ తీర్చుకోలేనిదని ఆయన అన్నారు. అంతేకాకుండా తన ఊపిరి ఉన్నంతవరకు బీసీలకు తోడుగా ఉంటానని వారు అన్నారు. అలాగే నా నియోజకవర్గం లో బిసిల కు పెద్ద పీట వేయడం జరుగుతుందని తెలిపారు. బిసిల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిసి లు అన్ని రంగాల్లో ముందుకు పోవాలని సూచించారు. బిసి ల అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కి, వైకాపా మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి గ్రామస్తులు శాలువ కప్పి భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూజారి బీరప్ప, పూజారి గులేప్ప, పూజారి ముకరప్ప, పూజారి నరసప్ప, పూజారి నాగప్ప, మా0జీ ఎంపిటిసి సభ్యులు రఘునాథ్ రెడ్డి, చంద్రప్ప రెడ్డి, సర్పంచ్ ముకరన్న, శ్రీనివాసులు, మల్లయ్య, అయ్యప్ప, నాగిరెడ్డి, అబ్బిలి ఈరన్నాప్ప, గడ్ల ముకరప్ప, వీరేష్, కొలిమి నాగిరెడ్డి, డబ్బ నాగిరెడ్డి, బోడబండ లక్ష్మన్న, కమ్మలదిన్నే బూలప్ప, నారాయణ, ఒంటే నాగిరెడ్డి, ముద్ద రాముడు, లింగన్న, భీమన్న, వీరేష్, నర్స న్న, పెద్ద నరసింహులు, చిన్న నరసింహులు, నాగేంద్ర, ఈరన్నాప్ప తదితరులు ఉన్నారు

## జిల్లాలో 2,37,733 మందికి పెన్షన్ల పంపిణీ

**: లబ్ధిదారుల ఇళ్లకు వద్ద పెన్షన్లు అందించిన కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, డిసెంబర్ 01, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద డిసెంబర్ మాసానికి జిల్లాలో అర్హులైన 2,37,733 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.104.32 కోట్ల పెన్షన్లు పంపిణీ చేయబడుతున్నాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వెల్లడించారు. సోమవారం ఉదయం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం భాగంగా నగరంలోని కృష్ణనగర్ ప్రాంతంలో ఉరుకుంద, వడ్డే నాగరాజు లకు వికలాంగుల పెన్షన్, పుల్లమ్మ, చిన్న హుస్సేన్ లకు వృద్ధాప్య పెన్షన్, వసుంధర, లక్ష్మీదేవి లకు వితంతువు పెన్షన్లను కలెక్టర్ వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ, ప్రతినెల పెన్షన్ సరైన సమయానికి అందుతున్నాయా, సొంత ఇల్లు లేని వారు ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నారా, నీటి సమస్య ఏమైనా ఉందా వంటి అంశాలను ప్రత్యక్షంగా విచారించారు. కార్యక్రమంలో డిఆర్డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి అధికారుల.. గుండెల్లో గుబులు..!

- ఏసీబీ దాడులలో చిక్కిన వీఆర్వో.
- రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగితో రూ.40 వేలు లంచం డిమాండ్ చేసిన వీఆర్వో ..
- నిఘా వేసి పట్టుకున్న ఏసీబీ అధికారులు



**కర్నూలు జిల్లాలో అవినీతి అధికారుల.. భరతం పడుతున్న ఏసీబీ దాడులతో గుండెల్లో గుబులు లేపుతోంది. ఇటీవలె కాలంలో అవినీతి అధికారులు లంచం తీసుకుంటూ పట్టబడిన నేటికీ అవినీతి అధికారుల్లో మార్పు కనిపించడంలేదు. ప్రభుత్వ కారాయల యాల్లో ఏదైన పనికోసం వెళితే చెప్పులు అరిగేలా తిప్పుకుంటూ ప్రజలను తీవ్రమాసిక క్షోబకు గురి చేస్తున్నారు. చివరకు తమ పని చేయించుకోవడానికి అధికారులకు అంతో ఇంతో మామూలు ముట్టజెప్పితేగాని పని జరగదనే దీన స్థితికి ప్రజలు చేరుకున్నారు. పోనీ పైకం ఇచ్చినా అనుకున్న పని అధికారులు చేయకపోవడంతో ఏసీబీని ఆశ్రయిస్తున్నారు.**



పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో దేవనకొండ మండలం నల్ల చెలిమల వీఆర్వో అశోక్ కుమార్ ఏసీబీ దాడులలో పట్టుబడ్డాడు. చందోలి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ శివకుమార్ తన తల్లి పేరు మీద ఉన్న వారసత్వ భూమిని తన పేరు మీద మార్చుకునేందుకు వీఆర్వో అశోక్ కుమార్ ను సంప్రదించగా 40 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో తాను అంత ఇవ్వలేను తగ్గించుకొని చెప్పండి అని బ్రతిమలాడినా వీఆర్వో అశోక్ 40 వేలు ఖచ్చితంగా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పడంతో బాధితుడు శివకుమార్ ఏసీబీ అధికారులు ఆశ్రయించాడు.


• వివరాలు 2లో


**కర్నూలు డిసెంబర్ 01 పత్తికొండ / ప్రభాతవార్త ప్రతినిధి :** ఏసీబీ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సోమన్న అవినీతి అధికారుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. సోమవారం పత్తికొండలో వీఆర్వో అశోక్ కుమార్ను 40 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకోవడం జరిగింది. ఇటీవల కాలంలో ఎంతో మంది అవినీతి అధికారులు లంచం తీసుకుం టుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి నేరుగా పట్టబడినా వారిలో మార్పు రాకపోవడం శోచనీయం. కర్నూలు ఫోర్త్ టౌన్ సీఐ మధుసూదన్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ 80 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. తుగ్గలి మండలానికి చెందిన ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజినీర్ నరేస్ 13 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికారు. అదేవిధంగా పత్తికొండ ఆర్డబ్ల్యూఎస్ డివిజన్ కార్యాలయంలో కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటుండగా ఏఈని పట్టుకున్నారు. 2022 సంవత్సరంలో కర్నూలు ఏసీబీ మొత్తం 6 మంది అవినీతి అధికారులను లంచం తీసుకుంటుండగా పట్టబడ్డారు. వీరిలో ముగ్గురికి జైలు శిక్ష కూడా పడింది. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ సోమన్న ప్రభాత వార్తతో మాట్లాడుతూ అవినీతి అధికారులకు వ్యతిరేకంగా ప్రజలు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 14400కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. లంచగొడ్డి అధికారుల పట్ల ఫిర్యాదులు అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

## ఆధునీకరణ పనులకు.. భూమిపూజ

**: పలు కార్యక్రమాలు ప్రారంభం**





**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు01, ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలోని శ్రీగోకులం ఆధునీకరణ పనులకు సోమ వారం నాడు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీశైల దేవ స్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పి.రమేష నాయుడు, శ్రీశైలందే వస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, పలువురు ధర్మకర్తలు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.గంగధర మండపం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విరాళాల స్వీకరణ కేంద్రం,పరిపాలన కార్యలయంలో ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు చాంబరు,రూ.500,300,ల టికెట్లు కొనుగోలు చేసిన భక్తులకు ఉచిత లడ్డు ప్రసాదం అందజేత,అమ్మవారి ఆలయ వెనుక భాగంలో కైలాస కంకణాల విక్రయ కేంద్రం వంటివాటిని నూతనంగా ప్రారంబించారు.ఈ సందర్భంగా ఈఓ,చైర్మన్ మాట్లాడుతూ శ్రీశైల మల్లన్న భక్తుల అవసరమైనన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని చెప్పారు.రానున్న రోజుల్లో దేవస్థానంలో పలు అబివృద్ధి పనులకు కూడా శ్రీకారం చుట్టడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టిబోట భరద్వాజశర్మ, గంగమ్మ,రమణమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద తుంబళంను.. మండల కేంద్రం చేయాలి

**: కలెక్టరేట్ ముందు భారీ ధర్నా**

**: కలెక్టర్ కు వినతిపత్రం**

**పెద్ద తుంబళం గ్రామాన్ని మండల కేంద్రంగా మార్చాలని ఆ గ్రామవాసులు డిమాండ్ చేస్తున్నారు. అదే క్రమంలో ఆదోని పట్టణాన్ని జిల్లాగా చేయాలని వారు కోరారు. పెద్ద తుంబళం మండలం డిమాండ్ తో సోమవారం కర్నూలు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఆ గ్రామవాసులు మాట్లాడుతూ..**



**కర్నూలు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** 1989 నుంచి తమ గ్రామాన్ని మండల కేంద్రంగా మార్చాలని కోరుతున్నామన్నారు. అప్పట్నుంచి ఏదో ఒక కారణంతో వాయిదా వేస్తూనే వస్తున్నారని పేర్కొన్నారు. తమ గ్రామానికి మండల కేంద్రం కాదగ్గ అర్హతలన్నీ ఉన్నాయన్నారు. పాఠశాలలు, వైద్యశాల తదితర అన్ని సౌకర్యాలు ఇప్పటికే ఉన్నాయని పేర్కొన్నారు. అంతేగాక పెద్ద తుంబళం మండల కేంద్రమైతే పరిసర 15 గ్రామాలు మండలానికి అనుబంధంగా కలుస్తాయన్నారు. పెద్ద గ్రామమైనప్పటికీ మండల స్థాయి సౌకర్యాలు లేకపోవడంతో.. ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు కాలేజీ చదువుల కోసం ఇతర మండల కేంద్రాలకు వెళ్తున్నారన్నారు. ఇందులో చాలామంది సమీప మండలాలకు వెళ్లి చదువుకోలేక పదవ తరగతితో చదువుకు స్వస్తి పలుకుతున్నారన్నారు. అదే క్రమంలో ఇతర విషయాల్లోనూ ఇబ్బందులు వస్తున్నాయన్నారు. కావున తమ గ్రామాన్ని వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలని పెద్ద తుంబళం గ్రామవాసులు డిమాండ్ చేశారు. తమ గ్రామం జనాభా పరంగాను, వనరుల పరంగాను మండల కేంద్రానికి సరిపోతుందన్నారు. అంతేగాక గ్రామ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం భూములు కూడా ఉన్నాయన్నారు. ప్రభుత్వ భూములు సరిపోని పక్షంలో గ్రామస్తులు భూసేకరణతో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు భూములు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తమ గ్రామాన్ని వెంటనే మండల కేంద్రంగా ప్రకటించి గ్రామ అభివృద్ధికి సహాయపడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద తుంబలం మండల సాధన కమిటీ మెంబర్స్ షేఖ్ హుస్సేన్, నజీర్ మంచాల, అజ్మతుల్లా, షేక్ అహ్మద్, రహమత్, షరీఫ్, నూర్ అహ్మద్, గాలి ఈరప్ప, శ్రీను, ఖాదర్, కేశవ, ఉచ్చప్ప, మొయిద్, సద్దాం తదితరులు పాల్గొన్నారు

## హెచ్ఐవితో జీవిస్తున్నవారు అధైర్యపడవద్దు




**– సరైన చికిత్సతో ఆరోగ్య జీవనం సాధ్యం**
**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల,డిసెంబర్ 1,ప్రభాతవార్త ప్రతినిధి:** అందరూ సమానమే..హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడవలసిన అవసరం లేదని మందులతో జీవిత కాలం పెంపొంధించుకోవడంతో పాటు ఆరోగ్యంగా జీవించ వచ్చని జిల్లాకలెక్టర్ జి రాజకుమారి గణియా అన్నారు.సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం -2025 సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నుండి ప్రభుత్వ సర్వజన వైద్యశాల వరకు ర్యాలీ నిర్వహించే ర్యాలీకి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతు హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు సమాన హాక్కులు కలిగినవారే...సరైన మందులు,సమయానికి చికిత్సతో దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించవచ్చు అని తెలిపారు. భాధితుల పట్ల ఏ విధమైన వివక్ష, ఆపోహాలు సమాజంలో ఉండకూడదని, హెచ్ఐవి ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స ప్రభావవంతంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.రక్తాన్ని స్వీకరించే ముందు తప్పని సరిగా పరీక్షించుకోవడం, సురక్షిత జీవన విధానాలు పాటించడం ప్రతి కుటుంబం అనుసరించాల్సిన భాధ్యత అని కలెక్టర్ సూచించారు. అనంతరం హెచ్ఐవి భాధితులతో అల్పాహాఉర విందులో కలెక్టర్ పాల్గొన్నారు. సమయానికి పరీక్ష..సమయానికి చికిత్స..సురక్షిత జీవనశైలి ఎయిడ్స్ నివారణకు ప్రధాన ఆయుధాలు అని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకటరమణ, డీసిహెచ్ఎస్ లలిత, వైద్య సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో.. వ్యక్తి మృతి

**పాములపాడు, డిసెంబరు 1, ప్రభాతవార్తః**



పాములపాడు మండలం కృష్ణారావు పేట గ్రామసమీపంలో జాతీయ రహదారిపై ట్రాక్టర్ మోటార్ సైకిల్ ఢీకొని వసిం అక్రమ్ మృతిచెందాడు. వివరాల మేరకు ఆత్మకూరు ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్లో ఎడిఎం సెక్షన్లో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న వసిం అక్రమ్ మోటార్ సైకిల్పై కర్నూలు వెళ్తుండగా ట్రాక్టర్ మోటార్ సైకిల్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈఘటనపై పాములపాడు ఎస్ఐ సురేష్బాబు దర్యాప్తు చేపట్టారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ : మంత్రి ఫరూక్

**: నూతన గ్రామ సచివాలయ భవనం, సీసీ రోడ్డు ప్రారంభించిన మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి..**



**నంద్యాల, డిసెంబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నిరుపేద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేస్తున్నామని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల మండలంలోని భీమవరం గ్రామంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారితో కలిసి ఆయన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెల 1వ తేదీన లబ్ధిదారులందరికీ పింఛన్లు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోందన్నారు. 1వ తేదీ సెలవు రోజు వస్తే ముందురోజే పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. పింఛన్లు అందుకుంటున్న వృద్ధులు, వికలాంగులు, విధవుల కళ్లలో ఆనందం చూస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారు లబ్ధిదారులతో మాట్లాడుతూ వారికి పింఛన్లు సమయానికి అందుతున్నాయా? పంపిణీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. పింఛన్ మంజూరు కాలేదని బాధతో విన్నవించిన ఒక మానసిక వికలాంగుడి దరఖాస్తును స్వీకరించి, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పెన్షన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు.. అనేక కుటుంబాలకు ఇది జీవనాధారంగా మారిందన్నారు. భీమవరం అభివృద్ధికి నూతన బాటలుపెన్షన్ పంపిణీ అనంతరం మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి భీమవరం గ్రామంలో 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, అలాగే 7 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ సచివాలయం ప్రజలకు సేవలను మరింత చేరువ చేసే కేంద్రమని.... ఈ నూతన భవనం ద్వారా భీమవరం ప్రజలకు మెరుగైన పరిపాలన, వేగంగా సేవల అందుబాటు కలుగుతుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్, ఎమ్మార్వో, ఎంపీడీఓ, ఎంపీపీ, మండల రెవెన్యూ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జీజీహెచ్లో రౌండ్స్ నిర్వహించిన.. సూపరింటెండెంట్



**కర్నూలు, హాస్పిటల్ డిసెంబర్ 01 ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పలు విభాగాల్లో సేవల అమలు, రోగుల వైద్యసేవలను అడిషనల్ డిఎంఈ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ఈరోజు పరిశీలించారు. జనరల్ మెడిసిన్ నుండి సూపర్ స్పెషాలిటీ ఓటీల వరకు అన్ని విభాగాలను సందర్శించి సేవల నాణ్యతను సమీక్షించారు. న్యూరో సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ ఓటీల మరమ్మతులు త్వరితగతిన జరుగుతున్నాయని, ఇవి జనవరి మొదటి వారంలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ప్రతి విభాగంలో నెక్స్ట్ జెన్ ఈ-హాస్పిటల్ రికార్డులు, యు హెచ్ ఐ డి ఎంట్రీలు కచ్చితంగా అమలయ్యేలా అసిస్టెంట్ ప్రొఫెసర్లను నోడల్ ఆఫీసర్లుగా నియమించారని చెప్పారు. నర్సింగ్ విభాగంలో రొటేషన్ విధానంలో డ్యూటీ రోస్టర్ అమలు చేయాలని ఆదేశించారు. ఎం.సి.హెచ్, పీడియాట్రిక్ విభాగాల్లో రక్త నమూనా సేకరణ, రిపోర్టులు అదే విభాగంలో అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోగులను ఔట్సైడ్ ల్యాబ్లకు రిఫర్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సెక్యూరిటీ మాన్పవర్ పెంపు, శానిటేషన్ మరింత బలోపేతం చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. లక్ష్మీబాయి, ఆర్ ఎం ఓ డా. వెంకటరమణ, డా. శివబాల, అధికారులు పాల్గొన్నారు

## అర్జీలను వేగంగా పరిష్కరించాలి

**: ప్రతి అర్జీని నిర్ణీత గడువులో పరిష్కరించాలి**

**: అధికారులకు కలెక్టర్ సిరి ఆదేశాలు**

**కర్నూలు, డిసెంబర్ 01, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని పి.జి.ఆర్.ఎస్ వేదికలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వం ప్రజా సేవలో పారదర్శకత, నిష్పక్షపాతత, వేగం అత్యవసరమని పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ ద్వారా అందిన ప్రతి అర్జీపై శాఖాపరమైన సమగ్ర పరిశీలన జరిగి, సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రతీ ఫిర్యాదును ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణీత గడువులోపే పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అర్జీదారుని ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యను పూర్తిగా అర్థం చేసుకుని స్పందించాల్సిన అవసరం ఉందని ఆమె వివరించారు. ప్రజల సమస్యలను ఫైల్గా కాకుండా బాధ్యతగా చూడడం ప్రతి అధికారికి కర్తవ్యం అని పేర్కొన్నారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, పి.జి.ఆర్.ఎస్ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. బాధ్యత, క్రమశిక్షణ, పారదర్శకతతో విధులు నిర్వహించాలని ఆమె అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, కొండయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.



# సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగురవేస్తాం..!

**- ప్రజా సంక్షేమానికి సమిష్టిగా పాటుపడతాం - ఎమ్మెల్యే ఆరోపణలు అర్థరహితం**
**- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్**



**హొళగుంద, డిసెంబరు01, ప్రభాతవార్త;** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలో టీడీపీ పార్టీ జెండాను ఎగుర వేస్తామని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. హొళగుందలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ పార్టీ కార్యకర్తలపై నిరాధార ఆరోపణలు చేస్తున్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి తీరుపై మండిపడ్డారు. ఎమ్మెల్యే విరుపాక్షి ఆరోపణలు అర్థ రహితమన్నారు. హొళగుందలోని వేదావతి నది ద్వారా లభిస్తున్న ఇసుకపై లేనిపోని వదంతులను వ్యాపింపజేస్తూ ప్రజాభివృద్ధి రాష్ట్ర పరిరక్షణ కోసం శరవేగంగా దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వ ప్రతిష్టను భంగపరిచే కుట్రలను ఏమాత్రం సహించ బోమన్నారు. ప్రజలు వైసీపీ నమ్మలేకనే 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. ప్రజల్లో పూర్తిగా వైసీపీ పార్టీ నమ్మకం కోల్పోయిందన్నారు. ఆరోపణలు చేసే ముందు ఎమ్మెల్యే వాస్తవాలు తెలుసుకోవా లన్నారు. టీడీపీ హొళగుంద మండల కన్వీనర్ తిప్పయ్య, సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, దేవరగట్టు ఆలయ చైర్మన్ వీరనాగప్ప, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గోవిందగౌడ్, మైనార్టీ నాయకులు అబ్దుల్‌సుభాన్, మురళీధర్, జిల్లా బి.సి.కార్యదర్శి ఎల్లార్తి దర్గన్న, మాజీ మండల కన్వీనర్ దుర్గయ్య, సీనియర్ వాల్మీకి నాయకులు తోక వెంకటేష్, ఎల్లార్తి మల్లికార్జున, సర్పంచులు సుధాకర్, శేషప్ప తదితరులు ఎమ్మెల్యే విరుపాక్షి చేసిన వ్యాఖ్యలపై ఏకతాటిగా ప్రతిఘటించారు. ఆలూరు నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వైకుంఠం జ్యోతి అతి స్వల్ప కాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందడమేగాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకుని, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఇంటింటికి మీ వైకుంఠం జ్యోతి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. వైకుంఠం దంపతులు వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ ఆలూరు నియోజక వర్గంలో చేపడు తున్న అభివృద్ధి పనులు, వారికి దక్కుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే ఆలూరు ఎమ్మెల్యే లేనిపోని ఆరోపణలు చేస్తున్నా రన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. త్వరలోనే ధణాపురం -హొళగుంద బీటీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్ని కల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ఐక్యమత్యంతో ముందుకెళ్లాలని ఆయన సూచించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిదానంద, మాజీ కన్వీనర్ ప్రసాద్, హొళగుంద మండల కూటమి నాయకుఉలు వైకుంఠం యువసేన గిరి, ఐటీడీపీ తాలూకా కార్యనిర్వాహక కార్యదర్శి ఖాదర్‌బాషష, మాజీ కన్వీనర్ వీరన్నగౌడ్, యువ నాయకులు ఆలూరు వలిబాష, తిక్కస్వామి, టీఎన్ఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఐకల్ మల్లికార్జున, సీనియర్ నాయకులు మిక్కిలినేని శ్రీనివాస్, వేణుగోపాల్, ముస్లీం మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదామ్, కూడ్లూర్ సుభాన్, బూత్ ఇన్‌చార్జి అమాన్, తాహెర్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ గజ్జహళ్లి నభిరసూల్, నాయకులు కరూరు హుసేన్‌పీరా, మెదేహాల్ హుసేన్‌పీరా, సులేమాన్, సీబీఎన్ ఆర్మీ ముల్లా మోయిన్, ఇంద్రసేనారెడ్డి, హెబ్బటం మల్లికార్జున, గోపాల్, ఉప సర్పంచ్ సవారప్పలతో పాటు హొళగుంద మండలంలోని అన్ని గ్రామాల టీడీపీ మరియు జనసేన, బీజేపీ కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అవినీతి అధికారుల.. గుండెల్లో గుబులు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కర్నూల్ ఏసీబీ డి.ఎస్.పి సోమన్న నేతృత్వంలో ఏసీబీ అధికారులు పథకం ప్రకారం కాపు కాచి, నాలుగు స్తంభాల మండపం దగ్గర ఉన్న డాక్యుమెంట్ రైటర్ షాపులో 40 వేలు లంచం తీసుకుంటుండగా విఆర్ఓ అశోక్ కుమార్, మధ్యవర్తి జయరాముడును రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎసిబి డి.ఎస్.పి సోమన్న మాట్లాడుతూ వీఆర్వో అశోక్, చందోలి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి నీ 40 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు మమ్మల్ని ఆశ్రయించడంతో దేవనకొండ నుండి నిఘావేసి పత్తికొండ రైటర్ దుకాణంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు డిఎస్పి సోమన్న తెలిపారు ఇంకా విచారణ జరుపుచున్నామని పట్టుబడ్డ విఆర్ఓ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు ఏసీబీ డీఎస్పీ సోమన్న విలేకరులకు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




**సి బెళగల్ , డిసెంబర్ 1, ప్రభాతవార్త :** సి.బెళగల్ మండల కేంద్రంలోని హై స్కూల్ గ్రౌండ్ నుండి కొత్త బస్టాండ్ ఆవరణము వరకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై వేణుగోపాల్ రాజు పిల్లలతో కలిసి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను ధరించాలని మరియు ఓవర్ స్పీడ్ లేకుండా ప్యాసింజర్ బండ్లు పరిమితి నీ మించకుండా ఎక్కించుకొని ప్రయాణించాలని ఆటో డ్రైవర్లకు స్కూల్ బస్సు డ్రైవర్లకు స్కూటర్లు నడిపే వారికి సూచనలు సలహాలు ఇచ్చారు ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘించిన వారిని కఠినంగా శిక్షించాలని శిక్షిస్తామని తెలిపారు.

## ఉల్లి పంట మద్దతు ధరపై రైతుల ఆవేదన..

**: పీజీఆర్ఎస్‌లో వెల్లువెత్తిన ఫిర్యాదులు**



**కర్నూలు అర్బన్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** సెప్టెంబర్ నెలలో ఉల్లి పంటకు ప్రభుత్వం ప్రకటించిన రూ.1200 మద్దతు ధరకు సంబంధించి రైతులకు చెల్లింపులు ఆలస్యమవడంతో, కర్నూలు జిల్లాలో పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డు ద్వారా ఉల్లినీ కొనుగోలు చేసి, ఆధార్ కార్డు, పంట నమోదు పత్రాలతో, పాటు బ్యాంక్ ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా, చాలా గ్రామాల్లో రైతుల ఖాతాల్లో మద్దతు ధర జమ కాకపోవడం పెద్ద సమస్యగా మారింది.ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు, ఈ సమస్యపై రైతులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారు. ముఖ్యంగా నందవరం మండలం, సోమలగూడూరు గ్రామానికి చెందిన దాదాపు పది మంది రైతులు స్వయంగా పి జి ఆర్ ఎస్, లో కలెక్టర్ తమ ఆవేదనను వినిపించారు.ఈ విధంగా ఆనందు అనే రైతు 40 క్వింటాళ్ల ఉల్లి పండించగా, తనకు రావాల్సిన రూ.47,000 ఇప్పటివరకు జమ కాలేదని వాపోయాడు.శ్రీనివాసులు అనే రైతు 166 క్వింటాళ్ల ఉల్లి మార్కె ఫెడ్ ద్వారా విక్రయించగా, ప్రభుత్వం నుండి రావాల్సిన రూ.1,91,553 ఇప్పటికీ ఖాతాలో జమ కాకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని తెలిపాడు. రైతులు అప్పులు చేసి పంట పండించినా, అకాలవర్షాలు, మార్కెట్ సమస్యలు, ఇప్పటికీ మద్దతు ధర డబ్బులు రాకపోవడం వల్ల వేరే పంట వేయటానికి కూడా అవకాశాలు లేని పరిస్థితి ఏర్పడిందని వేదికలో విన్నవించారు. సోమలగూడూరు గ్రామానికి చెందిన తెలుగు పంపయ్య, టీ గిడ్డయ్య సహా పలువురు రైతులు జిల్లా కలెక్టర్ ఎదుట తమ బాధను వెల్లడించారు.ఈ అంశంపై వివరణ కోరగా, మార్క్‌ఫెడ్ కర్నూలు జిల్లా మేనేజర్ రాజు మాట్లాడుతూఇప్పటి వరకు 1691 మంది రైతులకు రూ.10 కోట్లు వారి ఖాతాల్లో జమ అయ్యాయని,ఇంకా 1100 మంది రైతులకు దాదాపు రూ.7 కోట్లు ప్రభుత్వం నుండి విడుదల కాలేదని, తెలిపారు.పంట నష్టాలు, అప్పుల భారం, విత్తనాలు, ఎరువులు కొనడానికి డబ్బులు లేక అప్పులు పుట్టక, తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం వెంటనే మిగిలిన చెల్లింపులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని జిల్లా అధికారులకు మొర పెట్టుకున్నారు.

## ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన



**ఎమ్మిగనూరు రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త :** ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని, ఐసిడిఎస్ సిడిపిఓ సఫర్నిసా బేగం, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి,న్యాయ సేవాధికార సంస్థ మండల అధ్యక్షురాలు పీ హేమ అన్నారు.సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పై ఆయాలు, అంగన్వాడీ టీచర్స్‌కు అవ గాహన కల్పించారు.జడ్జి హేమ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు చేస్తున్న సేవలను మరువలేనివని ,ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు.న్యాయవాది లింగమూర్తి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటు వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అన్నారు. ఇరవై ఏళ్ల క్రితం ఈ వ్యాధి ఎక్కువగా ఉండేది.ప్రపంచ ఆరోగ్య సంస్థ చేపట్టిన చర్యలు వల్ల ఇప్పుడు తగ్గింది.హెచ్ ఐ వి సోకిన వారికి ప్రత్యేక సెంటర్లు ఉన్నాయి.వాటిలో మందులు తీసుకొని వాడాలని కోరారు. సూపర్వైజర్ రాధ,బార్ అసోసియేషన్ న్యాయవాదులు లింగమూర్తి,సల్మాన్, ప్రసాద్, కోర్టు కానిస్టేబుల్ రామాంజ నేయులు, కోర్టు సిబ్బంది రాజు,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది మహేశ్వరి పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం.. : ఎమ్మెల్యే



**వెలుగోడు, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే స్వగ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు నగదు అందజేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలలో నెరవేర్చిన మొదటి హామీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లని, ఈ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి అనిక్న విధాలుగా సహాయ సహకారాలు అంధిస్తుందన్నారు. ఎంపిడివో మధుసూధన్‌రెడ్డి, నాయకులు మౌలాద్దీన్, విద్దె చెన్నయ్య, స్తానికులు పాల్గొన్నారు.

## విచారణ జరిగిపి పిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయంచేస్తాం

**నంద్యాల,డిశంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి ;**



జుగ్రీవెన్సీలో ఇచ్చిన పిర్యాదలును విచారణ జరిపి చట్ట పరిదిలో సత్వర న్యాయం చేస్తామని జిల్లా యస్పి సునీల్‌షేరాన్ చెప్పారు. సోమవారము నంద్యాలోని బొమ్మల సత్రమువద్ద గల పోలీసు కార్యాలయంలో సోమవారము యస్పి గ్రీవెన్సు నిర్వహించారు. ఈ సందర్బముగా వచ్చిన పిర్యాదులపై పూర్తి స్థాయి విచారణ జరిపి పరిస్కరించే విదముగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## సిపిఐ నాయకుడు అనారోగ్యంతో మృతి

**ఆదోని, డిసెంబర్ 01, ప్రభాతవార్త :**

ఆదోని మండలం 104 బసాపురం గ్రామంలో సీనియర్ నాయకులు సిపిఐ బోయ భీమన్న అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఆయన ఎక్కడున్నా ఆయన ఆత్మ శాంతించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కు ఆయన మరణం వలన తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి తెలియజేయడమైనది వారి కుటుంబానికి వారికి సానుభూతి తెలియజేయడమైనది ఈ యొక్క కార్యక్రమంలో కామ్రేడ్ భీమన్నభౌతిక దేహానికి పార్టీ కండువా కొప్పి పూలమాలవేసి ఆయనకు నివాళులు అర్పించడం జరిగింది జోహార్ జోహార్ అమరహే అమరహై నినాదాలతో 104 బసాపురం సిపిఐ శాఖ కార్యదర్శి కరెంటు ఈరన్న ఆదివారంలో ఆదోని సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు సిపిఐ సహాయ కార్యదర్శి కొత్తూరు గంగన్న ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకన్నగారు హవైటి భీమేష్ ఎస్ టి యు నాయకులు ప్రహల్లాద నాగన్న గ్రామ నాయకులు నంది వాహన రెడ్డి గుడిసి ఈరన్న చిన్న ఈరన్న శేఖర్ మాజీ ఎంపీటీసీ పరమేష్ పాల్గొన్నారు

## కంబాలపాడు ఎస్సీ హాస్టల్‌లో పదోతరగతి విద్యార్థి అదృశ్యం



**క్రిష్ణగిరి, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** క్రిష్ణగిరి మండలం కంబాలపాడు ఎస్సీ హాస్టల్‌లో పదోతరగతి చదువుతున్న విద్యార్థి జండా అంజి గత నెల30న సాయంత్రం నుంచి కనపడడం లేదని వసతిగృహ సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు సోమవారం క్రిష్ణగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.డోన్ మండలం వెంకటనాయునిపల్లి గ్రామానికి చెందిన రామచంద్రుడు కుమారుడు అంజి అని ఫిర్యాదులో పేర్కొన్నారు.పోలీసులు విద్యార్థి అదృశ్యంపై విచారణ చేపట్టారు.

## విఆర్ఏ కుటుంబసభ్యులకు రూ.25వేల నగదు అందజేత

**వెల్దుర్తి,డిసెంబర్1,ప్రభాతవార్త**



మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామసేవకురాలు(విఆర్ఏ)లక్ష్మీదేవి(56) అనారోగ్యంతో ఆదివారం మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న ఆర్ఐ మంజుల,విఆర్ఓ బి.వి.రమణారెడ్డితో కలిసి సోమవారం ఆ గ్రామానికి చేరుకొని లక్ష్మీదేవి దహనసంస్కారాలకై ఆమె కుమార్తెకు రూ.25వేల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో విఆర్ఏల సంఘం అధ్యక్షులు అయ్యస్వామి,నాయకులు ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## కుందూలో గుర్తుతెలియని శవం లభ్యం

**- పోలీస్, రెవిన్యూ అధికారుల కృషి అభినందనీయం**



**బండిఆత్మకూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంతజూటూరు పికప్ అనకట్ట వద్ద ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఒక గుర్తుతెలియని శవం స్థానికుల కంట పడింది. స్థానికులు పోలీసులకు, రెవిన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. శవం కనబడిన ప్రదేశం ప్రమాదభరితంగా ఉండడంతో ఆదివారం సాయంత్రం వరకు పోలీస్, రెవిన్యూ అధికారులు వివిధ రకాల ప్రయత్నాలు చేశారు. అయితే సోమవారం ఉదయం నుండి ఎలాగైనా శవాన్ని బయటకు తీయడానికి చర్యలు చేపట్టారు. పోలీస్, రెవిన్యూ అధికారులు గజ ఈతగాళ్ళను రప్పించినా కుందూ నది ప్రమాదభరితంగా ఉండడంతో విఫలమయ్యారు. వెంటనే సమాచారాన్ని జిల్లా అధికారుల దృష్టికి తెచ్చి ఏపీఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను పిలిపించారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు సంఘటన స్థలానికి చేరుకున్నాయి. అయితే శవం వున్న ప్రదేశాన్ని ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు పరిశీలించి ప్రదేశం ప్రమాదభరితంగా ఉంది. ప్రాణం లేనివాడి కోసం ప్రాణం ఉన్న మేం బలికావాల అంటూ చేతులెత్తేశారు. అయితే స్థానిక తెలుగుదేశం నాయకులు బోయ శేఖర్, ఎస్ఐ జగన్‌మోహన్‌తో మాట్లాడుతూ స్థానిక మత్స్యకారులచే గుర్తుతెలియని శవంపై వల విసిరి ఒడ్డుకు చేర్చారు. దీంతో ఎస్ఐ జగన్‌మోహన్, తహశీల్దార్ పద్మావతి స్థానిక మత్స్యకారులకు, మానవత్వం చాటుకున్న తెదేపా నాయకునికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎస్ఐ జగన్‌మోహన్ వారి సిబ్బంది స్థానిక విఆర్వో నాగేశ్వర్‌రావు, రెవిన్యూ సిబ్బంది అసహనం కోల్పోకుండా శవాన్ని లభ్యం చేసుకోవడంలో వారి కష్టించిన పనితీరుపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు సాయంత్రం 6 గంటలకు లభ్యం చేసుకున్న శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## జిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటి ఎంపీడీవోగా ఎస్‌విఎస్ ప్రసాద్‌రెడ్డి



**రుద్రవరం, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రుద్రవరం మండల జిఎస్‌డబ్ల్యూ డిప్యూటి ఎంపీడీవోగా ఎస్‌విఎస్ ప్రసాద్‌రెడ్డి సోమవారం బాద్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ఆలూరులో పిఆర్ఐ సబ్ డివిజన్ సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న తనను ఉన్నతాధికారులు పదోన్నతి కల్పిస్తు బదిలీ చేయడంతో రుద్రవరం డిప్యూటి జిఎస్‌డబ్ల్యూఎస్‌గా ఎంపిడివో బాధ్యతస్వీకరించినట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా గీతా జయంతి



**బేతంచెర్ల, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మానవాళికి మార్గదర్శిగా భావించే వారు భగవద్గీత జయంతి ఉత్సవాల ను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా పట్టణంనుండి నంద్యాలవెళ్ల రహదారిలోని శ్రీకృష్ణ బృందావనం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంకాలం శ్రీకృష్ణుని గ్రామోత్సవం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నిర్వహించడం జరిగింది. గీతాపారాయణం పూదోట మఠం నందు గత 18 రోజులుగా కొనసాగించడం జరిగింది. అయా కార్యక్రమాల్లో హిందూ సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌ను నిర్మూలిద్దాం..!




**పాములపాడు, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డాక్టర్ నాగలక్ష్మీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి పాములపాడు ప్రధాన సెంటర్‌లో మానవహారం నిర్వహించి ఈసందర్భంగా ఎయిడ్స్ నిర్మూలిద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఎయిడ్స్ మందులేదు నివారణ ఒక్కటే మార్గమని ప్రతిఒక్కరు ఎయిడ్స్‌పై అవగాహన కల్గిఉండాలని తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ మల్లిఖార్జున, హెడ్‌కానిస్టేబుల్ రమణ, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత భారతదేశాన్ని నిర్మించడంలో యువత భాగస్వామ్యం కీలకం

**- రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్**




**కర్నూలు విద్య, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఎయిడ్స్‌రహిత భారతదేశాన్ని నిర్మించడంలో యువత భాగస్వామ్యం కీలకమని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకటబసవరావు పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో వర్సిటి ప్రధాన ద్వారం నుండి నూతన లైబ్రరీ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ప్రారంభించారు. ఎయిడ్స్ వ్యాధిని నయం చేయడానికి పూర్తిస్థాయి వైద్యం అందుబాటులో లేనందున వ్యాధిని అరికట్టడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వైద్యవిధానాలు మందులతో రోగి జీవితకాలాన్ని పెంచగలుతున్నప్పటికి నివారణ సాధ్యం కావట్లేదన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎయిడ్స్ విస్తరణను అరికట్టవచ్చని వర్సిటి రెక్టార్ ఆచార్య ఎన్‌టికే నాయక్ వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎయిడ్స్ వ్యాధి పట్ల అపోహలు పోగొట్టడానికి జాతీయ సేవా పథక వాలంటీర్లు కృషిచేయాలని వర్సిటి రిజిస్ట్రార్ డా.బి విజయ కుమార్ నాయుడు తెతలిపారు. వర్సిటి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి విశ్వనాథ్‌రెడ్డి, వర్సిటి ఇంజనీర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పివి సుందరానంద్, ఎన్ఎస్ఎస్ సమన్వకర్తలు డా.పి నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రొ గ్రామ్ అఫీసర్లు, డా.బి విజయుడు, డా.నాగచంద్రుడు, శివప్రసాద్‌రెడ్డితో వివిధ విభాగాల అధ్యాపకులు పరిశోధకులు పాల్గొన్నారు.

## కోటపాడులో పెన్షన్ల పంపిణి



**కొలిమిగుండ్ల, డిసెంబరు 1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో సోమవారం గత మూడు సంవత్సరాలుగా పెన్షన్‌రాకుండా నిలిచిపోయిన వితంతువులకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అండదండలతో ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసి ఇద్దరు మహిళలకు పంపిణి చేశారు. ఈపెన్షన్లను మండల టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి చేతుల మీదుగా మంజూరైన పెన్షన్లను పంపిణి చేశారు. హనుమంతు గుండం సింగిల్ విండో ప్రసిడెంట్ శివారెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ విఆర్ఏలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ

**జూపాడుబంగ్లా, డిసెంబర్ 1, ప్రభాతవార్త ;**

కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై తంగడంచ గ్రామ సచివాలయ వద్ద ఎస్ఐ మల్లికార్జున సోమవారం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు నడిపే వారు సీట్ బెల్ట ధరించాలన్నారు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రికార్డుల సరిగాలేని పలు వాహనాలకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మేదర పుల్లయ్యహత్య కేసులోముద్దాయిలు అరెస్టు

**నంద్యాల, డిశంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి**



మేదర పుల్లయ్య(65) హత్య కేసులో నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు యస్‌పి సునీల్‌ఫేరాన్ చెప్పారు. సోమవారము అయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ నవంబరు 14వ తేదిన సాయంత్రము 4గంటల నుండి మేదరపుల్లయ్య నంద్యాల మూడవ పట్టణ పోలీసు స్టేషన్‌లో కనిపించడము లేదని పుల్లయకుమారుడు అదిత్యప్రసాదు పిర్యాదు చేశారు అమరన విసి కాలనీలో ఒంటరిగా నివాసము ముంటున్నారని 15వ తేది నుండి పోన్ నెంబరు పని చేయడము లేదని దే రోజు తానే కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరునుండి నంద్యాలకు చేరుకుని తన తండ్రి గురించి విచారించగాతనతండ్రి జాడ తెలియలేదు. తన తండ్రి గృహ నిర్మాణ లోను మరియు చింతకుంట గ్రామం గోస్పాడు మండలంలో ఉన్న 02 ఎకరాముల పొలంలో పెట్టిన సిసికెమేరాలకు చెందిన డివిఅర్‌లు మరియు తన తండ్రి మోటారు సైకిల్ కూడా కనిపించడము లేదని పిర్యదు చేయగా కేసు నమోదు చేశామన్నారు. కేసులు విచారణంలో బాగంగా నవంబరు 29వ తేది ఉదయం కనిపించ కుండా పోయిన మేదరిపుల్లయ్య యొక్క మృతదేహము తేల్లపురి నుండి బనగానపల్లెకు పోయే రహదారికి ఎడమ పక్కన ప్రవహిస్తున్న కుందూ నదిలో తేలి తలకు బలమైన గాయం కలిగి ఉండి పుర్రె పై బాగములో క్రాక్ ఉన్నది.సదరు శవమును మృతుని కుమారుడు గుర్తించడము అయినది. పిర్యాది కుమారుడు ఇచ్చిన పిర్యాదు మేరకు హత్య కేసుగా మర్చడము జరిగిందన్నారు.ఇప్పటి వరకు జరిగిన విచారణలో వెల్లడి అయిన విషయములు మొదటి ముద్దాయి అయిన ధనుంజయ్‌కు సుమారు ఒకటిన్నర సంవత్సరము క్రితము మృతునితో పరిచయము అయి అతనికి దేవ నగరులో ఉన్న ఇళ్లనే వేరేవారితో అమ్మించినాడు. మృతుడు తన బార్యతో విడాకులు తీసుకుని ఒంటరిగా నంద్యాలోఉంటున్నాడు, అ తర్వాత మృతుని అస్తులు గురించి మరియు ఒంటరి తనమును గమనించిన ధనుంజయ్ మృతునిని చంపుతే అతని అస్తులు స్వాదీనము చేసుకోవచ్చు అని పన్నాగము పన్ని అ విషయంలో ముద్దాయిలు 2నుండి 4 వారికి డబ్బులఆశ చూపి తనతో కలుపుకుని ఒక బొలెరో వాహనమును 13=11=2025తేదినఅద్దెకు తీసుకుని 14వ తేదిన రాత్రి సుమారు 8గంటల సమయంలో మృతుడిని అటో నగరుకు పిలుచుకుని గడివేముల మండలము బోగేశ్వరమ్ గుడికి పోవు దారిలో వాహనమును అపి మృతుడికి 25లక్షలు డిమాండు చేయగా మృతుడు లేవని చెప్పినందున ముద్దాయి 1 ధనుంజయ్ మృతిడి మెడలో తాగు వేసి లాగి పట్టుకొనగా రెండవ ముద్దాయి మృతుడి ఎడపైన బలంగా గుద్దినాడు ధనుంజయ్ తన చేతిలో కత్తిని పట్టుకుని దానాని తిప్పి తలపైన నుదుటిపై బాగములో బలంగా గుద్దగా తలకెఉ బలమైన రక్తగాయము అయి వారి దెబ్బలకు మృతుడు చనిపోయాడు. అ తర్వాత వారు శవాన్ని మద్దూరు గ్రామము దగ్గరలో ఉన్న కుందా నదిలోవేసి అతనికి చెందిన సెల్పఓన్ హెల్మెట్ కత్తి తాడు నీళ్లలోవేసి మృతిని ఇంటికి పోయి అక్కడున్న డబ్బుల కోసం వెతకగా దొరకనందున డివిఅర్ బాక్సుకొన్ని డాక్యుమెంట్సు ల్యాప్టాప్ తీసుకుని వెల్లిపోయి డివిఅర్‌ను పులిమద్ది వద్ద ఉన్న కుందానదిలో వేశాడు, 14వ తేది ధనుంజయ్ మరియు రాఘవులు మృతుని పొలం వద్దకు పోయి అక్కడ ఉన్న డివిఅర్‌ను తీసుకుని అయ్యలూరి మెట్ట నుండి చాబోలు గ్రామానికి మద్యలో ఉన్న కుంటలో వేసినారు.ఈ కేసుల్లో ముద్దాయిలైన బోజనాల ధనుంజయ్,గంగాదర రాఘవ, బేస్త శ్రీకాంత్, కాటేపోగు సంతోసలను అరెస్టు చేసి వారి వద్దనుండి కత్తి, 02 డివిఅర్‌లు ల్యాప్‌టాప్ దస్తావేజులు స్వాదీనము చేసుకున్నామని చెప్పారు.

## పేదల ముఖంలో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే**



**తుగ్గలి,డిసెంబర్ 1,ప్రభాతవార్త:** పేదల ముఖంలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక పంచన్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్దిదారులకు పించన్లను పంపిణి చేశారు. ఎమ్మెల్యే వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ రాములు, విజయ్, మారెళ్ళ సొసైటి చైర్మన్‌ప్రభాకం రెడ్డి, టిడిపి నాయకుడు శ్రీనువాస్‌గౌడ్ పూలమాలలు వేసి భాణ సంచకాలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్దికి సమ ప్రాధాన్యత ఇస్తుంద న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ దశలవారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేయడం జరిగిందన్నారు. గతంలో రెండు వందలు ఉన్న పించన్‌ను సి.ఎం.చంద్రబాబు రూ.2 వేలు చేశారని, గత వైసిపి ప్రభుత్వం రూ.3 వేలు చేస్తామని హామీ ఇచ్చి రూ.250 ప్రకారం పెంచుకుంటూ పోతు వెయ్యి పెంచేందుకు అయిదు సంవత్సరాలు పట్టిందన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఒకే సారి రూ.4 వేలు పెంఇన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు.రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్‌తో ఒక వైపు అభివృద్ది సంక్షేమము పరుగులు పెడుతుందన్నారు.గిరిగేట్లలో మైనింగ్ మాజీ డైరెక్టర్‌తిమ్మయ్య చౌదరి, బోల మల్లికార్జున, సత్యప్రకాష్, రంగస్వామి, బలరాముడు పించన్లు పంపిణి చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సిజి రాజశేఖర్, మండల కార్యదర్శి తిరుపాల్‌నాయుడు, ఈశ్వర్‌రెడ్డి, గిరిజన సలహారాష్ట్ర నాయకులు వెంకటపతి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ,, యువ నాయకుడు విద్దె వెంకటేష్, జై.రాముడు, మనోహర్‌చౌదరి, మాజీ సర్పంచ్ మసాల శ్రీను, మారెళ్ళ వెంకటరాముడు, ప్రతాప్ యాదవ్, సొసైటి డైరెక్టర్ మోహన్, బర్మా వీరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి కుమార్, సీనియర్ మేటి మల్లన్న తోపాటు ఆయా గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

**చాగలమర్రి, డిసెంబరు 1, ప్రభాతవార్త:**




ప్రపంచ ఎయిడ్ దినోత్సవం సందర్భంగా వైద్యులు ఆంజలి ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్యసిబ్బంది, జిల్లా బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీ ఆరోగ్య వైద్యశాల నుండి ప్రధాన వీధుల గుండా నిర్వహించారు. ప్రజలకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, రామలింగారెడ్డి, పాఠశాల పీడీ భారతి, ఫార్మసిస్టు రాజేష్, హెల్త్ అసిస్టెంట్‌లు మనోహర్, ల్యాబ్ టెక్నిషియన్ నాయక్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కొత్తపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఎయిడ్స్ వ్యాధి పట్ల గ్రామాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిహెచ్ఓ మురళి కృష్ణ, మేరిబా స్వచ్చంద సంస్థ ఓఆర్‌డబ్ల్యు లక్ష్మీ నరసమ్మ తెలిపారు.సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లెలో మేరిబా స్వచ్చంద సంస్థ ఆధ్వర్యం లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా పాఠశాల విద్యార్థులచే పాఠశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి అంటుకునే వ్యాధి కాదు కానీ అంటించుకునే వ్యాధి అన్నారు. ఎయిడ్స్‌కు మందులు వాడితే కొంతవరకు నివారణ చేసుకోవచ్చన్నారు. ఎస్ఐ జయశేఖర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ, వైద్యసిబ్బంది, మేరిబా స్వచ్ఛంద సంస్థ సభ్యులు గీతాశ్రీ పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**చాగలమర్రి, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా బీసీ సెల్ స్పోక్ పర్సన్ చల్లా నాగరాజు యాదవ్ పేర్కొన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అదేశాల మేరకు స్థానిక శివాలయం వీధిలో ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను సోమవారం ఆయన పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామిలనే కాకుండా ఇవ్వని హామిలను కూడ నేరవేరుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అత్యంత అభివృద్ధి చెందుతుందని మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగులకైనా.. ఆలస్యం అవుతుందో కాని ఫించనుదారులు ఒకటవ తేదినే..

**కోవెలకుంట్ల, డిశంబరు 1,ప్రభాతవార్త :**
ఉద్యోగులకైన జీతాలు అందించడము ఒకటి రెండు రోజులు ఆలస్యము అవుతుందో ఏమో కాని పింఛనులు మాత్రమే ఒకటవ తేదినే ఒక వేల అదివారము అయితే 31వ తేదిన పింఛనులు అందిస్తున్న ఘనత మాదేనని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. సోమవారము నియోజకవర్గ పరిదిలోని సౌదరదిన్నె గ్రామంలో పింఛనులను మంత్రి బిసి పంపిణీ చేశారు. ఈసందర్భముకు గ్రామంలో బారీ స్వాగతము పలికారు,అందులో బాగంగా గ్రామంలో చాలా మంది మహిళలు తమ కాలనీలో మురికి కాలువ గురించి మంత్రి పిర్యాదు చేశారు దీనితో అక్కడే ఉన్న పంచాయితీ రాజ్ డిఈఈ నాగశ్రీనివాసులును పిలిపించి వెంటనే దీనికి కావల్సిన వాటిని సమకూర్చి ప్రతిపాదనలు పంపాలని అదేశించారు. అలాగే మరికొందరు మాకు పింఛనులు రాలేదని, వ్యవసాయానికి సంబందించిన పియంకిసాన్ పథకము వర్థించి లేదని పిర్యాదు



చేశారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ మా ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రైతులకు అన్నదాత సుఖీబవ కింద రెండు విడతుల వారి ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. అలాగే పియం కిసాన్ కూడా అందించామని చెప్పారు. గతంలో ప్రభుత్వం ఏడాదికి రూ 250ప్రకారము పెంచయితే మేము ఒకే సారి రూ 4000 అందిస్తున్నామని చెప్పారు. వికలాంగులకు రూ 6000, రూ 15000 వరకు అందిస్తున్న ఏకైన ప్రభుత్వం తెలుగు దేశం ప్రభుత్వమే అన్నారు. అలాగే మహిళల కోసంశ్రీశక్తి పథకము కింద ఉచి బస్సు ప్రయాణము కల్పించిన ఘనత మాదే అన్నారు. అలాగే రైతులకు రాయితీతో విత్తనాలు అందించామన్నారు. అనంతరము కోవెలకుంట్ల పట్టణంలోని ముస్లీం స్వశాన వాటిని వివాదము గురించి వాకబు చేసి అక్కడున్న పరిస్థితిచూశారు. అనంతరము అర్అండ్ బి అథితిగృహామునందు కార్యకర్తలతో సమీక్ష సమావేషము నిర్వమించారు అనంతరము స్థానిక రెవెన్యు కార్యాలయంలో మండలం లోని అన్ని శాఖల అదికారులతో సమీవేషము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టి అద్యక్షలు మద్దిలేటి,యస్ఎ గఫూరు,, బనగానపల్లె మార్కెట్ యాడు చైర్మన్ కాట్రిరెడ్డి మల్లికార్జునరెడ్డి కోవెలకుంట్ల సింగిల్ విండో అద్యక్షులు గువ్వలసుబ్బారెడ్డి, పెనుగొండ రాజశేఖరు, కరిమద్దె మురళీ,కరిమద్దెల నాగేంద్రకుమారు, గజ్జలవుశేనయ్య, గడ్డం సోదరులు రామకృష్ణారెడ్డి, నాగేశ్వరరెడ్డి అమర నాదరెడ్డి, అదికారులు యంపిడిఓ వరప్రసాదు, తహాశీలుదారు ప్రవన్‌కుమారు, ఎపియం చంద్రశేఖరు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవితో జీవిస్తున్నవారు ధైర్యంగా ముందుకు సాగాలి

**ఏ.ఆర్.టి. మందులు సక్రమంగా వాడితే ఆరోగ్యంగా జీవించవచ్చు : కలెక్టర్**

**కర్నూలు, హాస్పిటల్ డిసెంబర్ 01 ప్రభాతవార్త**
హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. ఏ.ఆర్.టి. మందులను క్రమం తప్పకుండా వాడితే జీవితకాలం పెరిగి, పూర్తిగా ఆరోగ్యంగా జీవించవచ్చని ఆమె సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ డే2025 సందర్భంగా కలెక్టరేట్ నుండి రాజ్‌విహార్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలో హెచ్ఐవి ఇన్సిడెంట్లు 0.57 ఉన్నాయని, ప్రస్తుతం 7,000 మంది ఏ.ఆర్.టి. సేవలు పొందుతున్నారని చెప్పారు. హెచ్ఐవిపై సమాజంలో వివక్ష, అపోహలు ఉండకూడదని, అనుమానం ఉన్నవారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డీఎంహెచ్ఓ డా. భాస్కర్ రాజు, డిసిహెచ్ఎస్ జాఫ్రుల్లా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పురుషులతో సమానంగా స్త్రీలను కూడా చూడండి



**కోవెలకుంట్ల, డిశంబరు 1ప్రభాతవార్త :**
సమాజములో పురుషులతో పాటు స్త్రీలను కూడా సమాన దృష్టితో చూడాలని అడపిల్లలని చిన్న చూపు చూడరాదని రాష్ట్రరోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. సోమవారము మండల పరిదిలోని సౌదరదిన్నె గ్రామంలో పింఛనుల పంపిణీ కార్యక్రమము అనంతరమువెలుగు ఎపిఓ చంద్రశేఖరు సార్థ్యంలో నిర్వహించిన జెండర్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ బాలికలని చిన్న చూపు చూడరాదని వారిని బాలురతో పాటు అన్ని విషయాల్లో ముందుకు తీసుకుకోవాలన్నారు. నేటి ప్రపంచములో బాలుర కంటే బాలికలు అన్ని విషయాల్లో ముందున్నారని చెప్పారు. అలాగే బాల్యవివాహాలు కూడా చేయరాదని లింగ వివక్షతన ఎందుకు పాటిస్తున్నారన్నారు. అడపిల్ల పుట్టినప్పటి నుండి వివాహాము చేసే వరకు ఎటువంట వివక్షత చూపారాదని చెప్పారు. వివాహాలు కూడా వారిస్వశక్తిగా బ్రతకడము నేర్చుకున్న పిదప చేయాలని చెప్పారు.

# రాష్ట్రంలో మొదటి స్థానంలో.. రైతన్న మీకోసం

**: కర్నూలు జిల్లాలో కార్యక్రమ నిర్వహణకు ప్రశంసలు**

**కర్నూలు, డిసెంబర్ 01, ప్రభాతవార్త :**
వారం రోజులు నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమాల్లో రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచినట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్ మరియు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు విభాగాలపై సమీక్ష చేపట్టారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి పంచ సూత్రాలను రైతులకు వివరించడం, వాటి ఫోటోలను ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయడం వంటి చర్యల్లో కర్నూలు జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ముందంజలో



నిలిచిందని తెలిపారు. డిసెంబర్ 2, 3 తేదీల్లో రైతన్న మీకోసం వర్క్‌షాప్‌ను రైతు సేవా కేంద్రాలలో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే డిసెంబర్ 5న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ - 3.0 కార్యక్రమం కోసం ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు, సామాజిక కార్యకర్తలను ఆహ్వానిస్తూ అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ వివరించారు. ఉపాధ్యాయులు -విద్యార్థులు-తల్లితండ్రుల మధ్య బంధాన్ని బలపరచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. పిజిఆర్ఎస్‌లో రీ-ఓపెన్ కేసులపై రీ-వెరిఫికేషన్ చేసి నేరుగా అర్జిదారులతో మాట్లాడి ఎండార్స్‌మెంట్లు అందించాలని సూచించారు. లాగిన్‌లో వచ్చిన అర్జీలను వెంటనే పరిశీలించకపోవడంపై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ప్రశ్నిస్తూ, ప్రజా ఫీడ్‌బ్యాక్ 100 శాతం సానుకూలంగా రాబట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డి.ఆర్.ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పిడీ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ దళాల ఫ్లాగ్ డే నిధికి విరాళాలు

**: సైనిక్ వెల్ఫేర్ ఫండ్‌కు కలెక్టర్ 10,000 రూపాయల విరాళం**

**కర్నూలు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**
దేశ రక్షణ కోసం సాయుధ దళాలు చేస్తున్న త్యాగాలకు కృతజ్ఞతగా, ఫ్లాగ్ డే నిధికి విరాళాలు అందించాలని పిలుపునిస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అధికారులను ఆహ్వానించారు. సైనిక కుటుంబాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ విరాళం ఇవ్వాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సైనిక్ వెల్ఫేర్ ఫండ్‌కు తనవంతుగా 10,000 రూపాయల విరాళం ప్రకటించారు. దేశ సేవలో ఉన్న సైనికులు, మాజీ సైనికులను గౌరవించే భావనతో ఉద్యోగులు, అధికారులు కూడా ఆర్థిక సహకారం అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు అనురాధ, కొండయ్య, సైనిక సంక్షేమ అధికారి రత్న రూత్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**కర్నూలు అర్బన్ డిసెంబరు 1 ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 55 మంది విద్యార్థులు మార్చి 2026లో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో ఉన్నత మార్కులు సాధించేందుకు "మోడల్ సెట్ పుస్తకాలు" విద్యార్థులకు ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ఎ సిరి ను కోరగా, వారి అభ్యర్థనను కలెక్టర్ తక్షణమేవిద్యార్థుల చదువు అవసరాన్ని పరిశీలించిన మొత్తం రూ. 28,415/ విలువల గల మోడల్ సెట్ పుస్తకాలను మంజూరు చేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పుస్తకాలను విద్యార్థులకు స్వయంగా కలెక్టర్ ఎ. సిరి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన శ.తె, సంక్షేమం సాధికారిత అధికారి దేవల్ల సురేష్ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారని, రాబోయే పరీక్షల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పత్తి కింటం కి 12 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలి

**: ఏపీ రైతు సంఘం**

**కర్నూలు డిసెంబర్ 01 ప్రభాతవార్త ప్రతినిధి :**
పత్తి కింటం 12 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం మాట్లాడుతూ ఈ సంవత్సరం పత్తి రైతులు పంటను విస్తరణంగా సాగు చేశారని మొదట్లో వర్షాలు తక్కువగా ఉన్న పంటలను కాపాడకుంటూ వచ్చారు ఆ తర్వాత అధిక వర్షాలు వలన పత్తి పూర్తిగా దెబ్బతిని గులాబీ రంగు పురుగులు పడి పత్తి కాయలు రాలిపోవడంతో పంట పూర్తిగా దెబ్బతిని నెలరాలి పోయాయి ఆవేదన వ్యక్తం చేశారు పత్తి పంట సాగు చేయడానికి ఎకరాకు 60 వేల నుండి 80 వేల వరకు పెట్టుబడి పెట్టారు కౌల రైతులు మరింత పెట్టుబడి ఎక్కువైంది కావున ఈ సంవత్సరం పత్తి



రైతు పూర్తిగా ఇబ్బందులు గురయ్యారు ఈ నేపథ్యంలో వ్యవసాయ మార్కెట్లో పత్తిని తక్కువ ధరకు వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారు సిసిఐ ద్వారా అమ్ముకుందామంటే తేమ శాతం అధిక ఉందంటూ తిరిగి వాపస్ పంపుతున్నారు సిసిఐ ద్వారా వారిచ్చే కింటకు 8000 వేల రూపాయలు ఏమాత్రం సరిపోదు కావున పత్తి రైతులకు తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాము పత్తిని ఒక క్వింటాం 12వేల రూపాయలు ప్రకారం సీసీఐ ద్వారా తక్షణమే కొనుగోలు చేయాలి త్యామశాతం 18 ఉన్న కొనుగోలు చేయాలి పత్తిని మార్కెట్కు తీసుకొని వచ్చే రవాణా చార్జెస్ ప్రభుత్వమే భరించాలి డాక్టర్ స్వామినాథ కమిషనర్ సిఫారస్ అమలు చేయాలి పత్తిని తీయటానికి అయ్యే ఖర్చును జాతీయ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలి. పత్తి రైతులకు వాతావరణ బీమా పంటల భీమా సర్దించేలా అధిక వర్షాలు వలన నష్టపోయిన పంటకు ఎకరాకు 50లో చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే పత్తి పైన రద్దు చేసిన సుఖాన్ని ఉపసహరించుకోవాలి ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు, కల్లూరు మండల అధ్యక్ష కార్యదర్శులు నాయక్ రాముడు తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు న్యాయం చేస్తాం

**: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు, డిసెంబర్ 01, ప్రభాతవార్త :**
కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 102 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుని, వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశించారు. వేదికకు వచ్చిన ఫిర్యాదుల్లో ప్రధానంగా మోసాలు, భూ వివాదాలు, నకిలీ పత్రాలు, ఆర్థిక మోసాలు, రికవరీ సమస్యలు వంటి అంశాలు ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మాట్లాడుతూ, "ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తాం. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్, రామకృష్ణ, రమేష్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# జెసిబి కేటుగాళ్లు.. అరెస్ట్..!

**: ఫైనాన్స్ పేరుతో మోసం...**
**8 జెసిబి లు స్వాధీనం ! : డి.ఎస్.పి భార్గవి**

**పెద్దకడబూరు డిసెంబర్ 1 ప్రభాతవార్త**
ఫైనాన్స్ పేరుతో జెసిబిలను తీసుకొని గుట్టు చప్పుడు కాకుండా వాటిని ఇతరులకు అమ్ముకుంటున్న జెసిబి దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఎనిమిది జెసిబిలను స్వాధీనం చేసుకున్నట్లు ఎమ్మినూరు డిఎస్పి భార్గవి విలేకరులకు తెలిపారు సోమవారం మండల కేంద్రమైన పెద్దకడబూరు లో స్థానిక పోలీస్ స్టేషన్ నందు కోసిగి సీఐ మంజునాథ్ పెద్దకడబూరు ఎస్సై నిరంజన్ రెడ్డి తో కలసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు 8 జెసిబిలను ముగ్గురు నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు ఈ సందర్భంగా డిఎస్పి భార్గవి మాట్లాడుతూ ఫైనాన్స్ పేరుతో మోసం చేస్తున్న ముగ్గురు జెసిబి కేటుగాళ్లను ఎల్ ఎల్ సి కెనాల్ వద్ద ఎస్సై నిరంజన్ రెడ్డి పోలీసు బృందం కలసి నిందితులు పెద్దకడబూరు గ్రామానికి చెందిన ఏ1 చింతకుంట నీలయ్య ఏ2 తుగ్గలి మండలం రాతన గ్రామానికి చెందిన చాకలి భార్గవ ఏ3 పెద్దకడబూరు గ్రామానికి చెందిన జింక నాగరాజు లను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు వీరు ముగ్గురు కలిసి అమాయక ప్రజల నుండి ఫైనల్స్ పేరుతో జెసిబిలని తీసుకొని వాటిని ఇతరులకు తక్కువ రేటుకు అమ్ముకునే వారని నిందితులు జెసిబిలను అమ్మడం మరియు తాకట్టు పెట్టడం ద్వారా దాదాపు 63 .10 లక్షలు వరకు తీసుకున్నారని జిపిఎస్ ఆధారంగా వారి వాహనాలను గుర్తించి పట్టుకోవడం జరిగిందన్నారు ఇలాంటి మోసాలకు పాల్పడే వారిపై



ఉక్కు పాదం మోపుతామని డీఎస్పీ తెలిపారు రెండు బృందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకున్న సీఐ మంజునాథ్ ఎస్సై నిరంజన్ రెడ్డి ఏఎస్ఎస్ శివరాములు మరియు పోలీస్ సిబ్బందిని డీఎస్పీ భార్గవి అభినందించారు ఈ కేస్ పై బాధితుల ఫిర్యాదు మేరకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేయడం జరుగుతుందని ఇంకా ఎంత మందిని మీరు మోసం చేశారో అన్న కోణంలో కూడా దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు

# డెక్సోలాక్ ప్యాకెట్‌లో పురుగులు..

**: ఆంధోళనలో వినియోగదారుడు**

**నందికొట్కూరు,డిసెంబరు 1,ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో పేరు గాంచిన ఆపోల్లో (కెమిస్) ఫార్మసీ షాప్‌లో మోహన్‌రెడ్డి అనే వ్యక్తి తన నెల బిడ్డ కొరకు డెక్సోలాక్ రూ.525 లు పెట్టి కొనుగోలు చేశాడు. సోమవారం తాను కొన్న డెక్సోలాక్ తన బిడ్డకు తిని పించేందుకు ప్యాకెట్‌ను ఓపెన్ చేయగా అందులో పురుగులు ఉండడంతో ఆంధోళన చెందుతు అపోల్లో కేంద్రానికి వెళ్ళి నిర్వాహాకులను నిలదీశాడు.




దీంతో వారు వేరేది ఇస్తామని పొరపాటు జరిగిందని రీప్లేస్‌మెంట్ చేశారు. ఈ విషయం భాధితుడు విలేకర్లతో మాట్లాడుతు ఎంతో పేరు ఉన్న అపోల్లో ఫార్మసిలో ఇలాంటి పురుగులు పట్టిన వాటిని అమ్మడం దారుణమని, మేము ఏమాత్రం నిర్లక్ష్యం వహించి ఉంటే పెద్ద తప్పిదమే జరిగేదని దీనిపై సంభంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆయన విలేకరులకు తెలిపారు. గతంలో కూడా సెరలాక్ ప్యాకెట్‌లో పురుగులు వచ్చినట్లు చర్చకు వచ్చింది. ఏదిఏమైన ఎంతో పేరు గలిగిన ఫార్మసీలో ఇలాంటి సంఘటన జరగడంపై తీవ్ర చర్చనీయాంశమైంది.

# కేయంసి విద్యార్థుల మెడికల్ పీజీ ఫలితాల్లో ప్రతిభ



**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 1 ప్రభాతవార్త:**
ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన మెడికల్ పీజీ ఫైనల్ ఇయర్ పరీక్షల్లో కర్నూలు మెడికల్ కాలేజీ (కేయంసి) విద్యార్థులు ప్రతిభ చాటారు. ఫిజియాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, ఫార్మకాలజీ విభాగాల విద్యార్థులు స్టేట్ సెకండ్, థర్డ్ ర్యాంకులు సాధించారు. ఈ విజయంపై కాలేజ్ ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ విద్యార్థులను, విభాగాధిపతులను అభినందించారు. ఆమెను కలిసి శుభాకాంక్షలు అందుకున్నవారిలో కమ్యూనిటీ మెడిసిన్ హెచ్ ఓ డి డా. సింధియా శుభప్రద, ఫిజియాలజీ హెచ్ ఓ డి డా. సుధారాణి, ఫార్మకాలజీ హెచ్ ఓ డి డా. రాజేష్ ఉన్నారు. రాంకులు సాధించిన విద్యార్థులు: కమ్యూనిటీ మెడిసిన్: కొప్పోలు కీర్తన – స్టేట్ రెండవర్యాంక్ (592), థియరీలో స్టేట్ 1 మొదటి ఫిజియాలజీ: డా. డి. మోనిక – స్టేట్ రెండవ డా. పి. యశ్వంత్ – స్టేట్ మూడ వఫార్మకాలజీ: డా. ఆర్. ధారణి – స్టేట్ మూడ వవిభాగాల ఆధ్వర్యంలో పనిచేసిన అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫిజియాలజీ విభాగం 0.3 తేడాతో, కమ్యూనిటీ మెడిసిన్ 2 మార్కుల తేడాతో స్టేట్ ప్రథమ స్థానం కోల్పోయినట్లు తెలిపారు. రాబోయే సంవత్సరంలో మరింత మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని విభాగాధిపతులు పేర్కొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ

**రుద్రవరం, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బలిజపేటలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం మడమతిప్పని ప్రభుత్వంగా ప్రతినెల 1వ తేదిన ఇంటివద్దనే పెన్షన్లు అందిస్తున్నామని గత ప్రభుత్వ హయాంలో గందరగోళంగా మారిన వ్యవస్థను గాడిలో పెట్టడం జరిగిందన్నారు. రా ష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల 1న ఉదయమే లబ్దిదారుల చేతికి



పెన్షన్ అందిస్తున్నామని దీంతో రాష్ట్రమంతటా ప్రతిపల్లెలో వాడ వాడవాడలా పండుగ వాతావరణం నెలకొందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత రుద్రవరం మండల అభివృద్ధికి ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉన్నామని ఇందులో భాగంగా మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల అభివృద్ధికి దాదాపు రూ.3.19 కోట్ల నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో తహాశీల్దార్ దోని అల్‌ఫ్రెడ్, ఎంపీడివో భాగ్యలక్ష్మి, వ్యవసాయ అధికారిని సుమతి, ఎంఈవో-2 లక్ష్మీ, ఏపీఎం వసంతకుమారి, ఉపాధి సీసీ సుబ్బన్న, టీడీపీ మండల కన్వీనర్ ఎల్విరంగనాయకులు శెట్టి, తెదేపా సీనియర్ నాయకులు కోలా గురుమూర్తి, ఎర్రం ప్రతాపరెడ్డి, పేరూరు రామనాథ్‌రెడ్డి, జంగా వెంకటేశ్వర్‌రెడ్డి, అల్లడి శేఖర్‌యాదవ్, బండారు బాలరాజుయాదవ్, కొమ్మలపాటి రాజారావు, లక్ష్మీకాంత్‌యాదవ్, కోరే సంజీవరాయుడు, శివయాదవ్, శ్రీనివాసులు యాదవ్, నాగేశ్వర్‌రెడ్డి, టీడీపీ మౌలాలి, సింగతల మధుసూదన్‌రెడ్డి, బి యువరాజు, యువనాయకుడు బండల శ్రీను, మొలక గురుప్రసాద్, పలువురు అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు

**- ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**పాములపాడు, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని ఇస్కాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్య క్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పెన్షన్లు పంపిణి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట తప్పకుండా రూ.4 వేలు పెన్షన్ పెంచి కుటుంబాలకు భరోసా కల్పించారన్నారు. ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్లు, మెగా డిఎస్సీ హామిలను నేరవేర్చి మరో పక్క రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని ప్రజలు టీడీపీ ప్రభుత్వాన్ని గుర్తించుకోవలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడివో చంద్రశేఖర్, తహాశీల్దార్ సుభద్రమ్మ, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీలు హరినాథ్‌రెడ్డి, వి వెంకటేశ్వర్‌రావు, వేంపెంట సొసైటి చైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి, నాయకులు శివశంకర్ స్వామి, రమణారెడ్డి, మోహన్‌గౌడ్, లింగస్వామి, నాగలక్ష్మీరెడ్డి వివిధ గ్రామాల నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పెద్ద హరివనం వద్దు ఆదోని ముద్దు

**ఆదోని డిసెంబరు 01 ప్రభాతవార్త :**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెద్ద హరివనం గ్రామాన్ని మండలంగా ప్రకటించిన విషయం పాఠకులకు విధితమే అయితే పెద్ద హరివనం మండలాన్ని 16 గ్రామాలతో కలిపి మండలం కేంద్రంగా ఏర్పాటు చేశారు దానాపురం నాగనాతహళ్లి గణేకల్ కడితోట బసాపురం తదితర గ్రామాల ప్రజలు పెద్ద హరివాణం వద్దు ఆదోని ముద్దు అని భారీగా ర్యాలీ చేపట్టి సబ్ కలెక్టర్కు వింత పత్రం అందజేశారు అదేవిధంగా ఆదోని పట్టణం విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాల నాయకులు నాలుగు మండలాలతో కూడిన ఆదోని జిల్లా చేయాలని భారీ ఎత్తున ర్యాలీ చేపట్టి సబ్ కలెక్టర్కు ఇందుపత్రం అందజేశారు

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**కర్నూలు డిసెంబర్ 01 ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లా న్యాయ సేవాది కార సంస్థ కార్య దర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లడుతూ ఎయిడ్స్ బాధితుల పట్ల ప్రజలలో అవగాహన కల్పించడం అపోహలు తొలగించడం మరియు ఈ వ్యాధిపై పోరాడటానికి మద్దతుగా నిలవడం కోసం డిసెంబర్ 1వ తేదీని ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్ దినోత్సవం గా జరుపుకుంటున్నారని తెలిపారు. ఎయిడ్స్ బాధితుల మానసిక ఆరోగ్యం పై కౌన్సిలింగ్ ఇవ్వడం చాలా ముఖ్యమని తెలిపారు



వారి మానసిక ఆరోగ్యానికి అందవలసిన సపోర్టు అందడం లేదని కానీ వారికి మానసిక మద్దతు చాలా అవసరమని తెలిపారు. ఇప్పటికీ ప్రజలలో హెచ్ఐవి బాదితుల పట్ల వివక్ష కొనసాగుతుందని తెలిపారు. హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణ నియంత్రణ చట్టం 2017 వారి హక్కులను పరిరక్షిస్తున్నదని తెలిపారు. ఈ చట్టం ప్రకారము ఉద్యోగము, విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు నివాసం వంటి విషయాలలో ఎయిడ్స్ బాధితులు పట్ల ఎవరైనా వివక్ష చూపడం చట్ట విరుద్ధమని తెలిపారు.ఎయిడ్స్ బాదితులకు చట్టపరమైన న్యాయ సహాయము సలహాలు పొందడం కోసం టోల్ ఫ్రీ నెంబర్. 15100 కాల్ చేస్తే వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించి వారి సమస్యలను పరిష్కరిస్తామని వారి హక్కులను కాపాడుతామని తెలిపారు.

# ప్రారంభమైన కార్తికమాస.. శివదీక్షా విరమణలు

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబరు01,ప్రభాతవార్త**
భక్తుల సౌకర్యార్థం ఐదు రోజులపాటు కార్తికమాస శివదీక్షా విరమణలు ప్రారంబించబడ్డాయి.పాతళగంగ మార్గములోని శివదీక్షా శిబిరాలలో దీక్షా విరమణ కార్యక్రమాలు ఈ నెల 5వ తేదితో ముగియనున్నాయి.శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో ఆశీనులను చేయించి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో రథవీదిలో ఊరేగింపుగా తీసుకోని వెళ్లి శివదీక్ష శిభిరాలలో వేంచేబు చేయించడం జరిగింది.హోమగుండానికి అర్చకస్వాములు శాస్త్రోక్తంగా పూజలను జరిపించి హోమాగ్నిని ప్రజ్వలింపజేసారు.దీక్షా శిబిరాలలో దేవస్థానం సిబ్బందికి ప్రత్యేక విధులు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పి.రమేష్‌నాయుడు,శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు,అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.